ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 22-01-2026 సంపుటి : 1 సంచిక :214 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



ప్రజలు అడిగిన సమాచారం అధికారులు ఇవ్వకపోతే

# కఠిన చర్యలు తప్పవు

: ఆర్టీఐ చీఫ్ కమిషనర్

ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని సామాన్యులకు చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఏపీ సమాచార కమిషన్? చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆర్టీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ కమిషనర్?గా వజ్జా శ్రీనివాసరావు, కమిషనర్లుగా ఇతర సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. వీరికి పూర్వ కమిషనర్ సునీల్ కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో వజ్జా శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రజలు అడిగిన సమాచారం అధికారులు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు.

దావోస్ టూర్‌లో చంద్రబాబు, రేవంత్


# సైలెంట్ వ్యూహం..

తెరవెనుక ఊహించని ప్లాన్..

దావోస్ 2026 భారత్‌కు ఒక టర్నింగ్ పాయింట్‌గా నిలవనుంది. ఇక్కడ కేవలం ఒప్పందాలే కాకుండా వాటి అమలే అసలైన విజయంగా మారింది. ఇందులో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ముందువరుసలో నిలుస్తున్నాయి. దావోస్ ముగిసిన తర్వాత వాటి గ్రౌండింగ్ లో అసలైన పరీక్ష మొదలవుతుందన్న మాట ఇప్పుడు గ్లోబల్ కారిడార్లలో స్పష్టంగా వినిపిస్తోంది.

క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్...

# నెలకొల్పండి..!



ఐబీఎంను కోరిన చంద్రబాబు

- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు
- కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలి
- ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది
- జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి

**దావోస్:** దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఏబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.



దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో

# 25 శాతం ఏపీ ఆకర్షించింది

ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ
లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చ
స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టాం..
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**దావోస్:** వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య (CII) బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సహా పలు విదేశీ కంపెనీల

..2వ పేజీలో

మున్సిపోల్స్‌కు...

# కౌంట్‌డౌన్..!!

రంగంలోకి రేవంత్, కేటీఆర్.. గెలుపు కోసం మాస్టర్ ప్లాన్స్..

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధమైంది
నోటిఫికేషన్ రావడమే ఆలస్యం..దూసుకుపోతాం : ప్రధాన పార్టీలు
ఎన్నికల సంఘం..త్వరలో నోటిఫికేషన్ రిలీజ్ చేసేందుకు సమాయత్తమవుతోంది

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధమైంది. నోటిఫికేషన్ రావడమే ఆలస్యం.. దూసుకుపోతామని ప్రధాన పార్టీలు అంటున్నాయి. అటు ఎన్నికల సంఘం.. ఈ బిగ్ ఫైట్‌కు చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. అధికార యంత్రాంగానికి ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది.



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు చేసిన ఎన్నికల సంఘం.. త్వరలో నోటిఫికేషన్ రిలీజ్ చేసేందుకు సమాయత్తమవుతోంది. గడువు పూర్తయిన 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు, 2 వేల 996 వార్డులు, డివిజన్లలో వీలైనంత త్వరగా ఎన్నికలు జరపాలని మేడారంలో జరిపిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవాళ ఎస్ఈసీకి అధికారికంగా క్లియరెన్స్ లేఖ అందనుంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రాలతో పాటు పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు నిషేధిస్తూ

..2వ పేజీలో





యూఏఈ ఆర్థిక మంత్రితో..

# సీఎం చంద్రబాబు భేటీ

**దావోస్:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు.. యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు.

# దావోస్‌లో ఏపీకి జాక్‌పాట్..

లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలు..

ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజెడ్ (RMZ) సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు దావోస్ లో ఆర్ఎంజెడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజెడ్ సంస్థ ముందుకు వచ్చింది.

జర్మనీని దాటేసి.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా...

# భారత్..!!

ఎస్‌బిఐ నివేదిక ప్రకారం.. ఇదే ధోరణి కొనసాగితే 2028 నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అలాగే, 2030 నాటికి దేశం ఎగువ మధ్య ఆదాయ (అప్పర్ మిడిల్ ఇన్‌కమ్) దేశాల జాబితా లో చేరుకుంటుంది.

ఎస్‌బిఐ సంచలన నివేదిక

2030 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ దేశాల జాబితాలో చేరుతుంది

- భారతదేశ ఆదాయ నిర్మాణం ఒక పెద్ద పరివర్తనకు గురైంది
- ప్రపంచ బ్యాంకు ప్రస్తుత వర్గీకరణ వ్యవస్థ ప్రకారం..
- ఈ స్థాయి భారతదేశాన్ని ఎగువ-మధ్య-ఆదాయ వర్గంలోకి మారుస్తుంది
- భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి
- గత 10 సంవత్సరాలలో భారతదేశం కంటే చాలా తక్కువ దేశాలు వేగంగా వృద్ధి చెందాయి



ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తోంది. ఇదే ధోరణి కొనసాగితే 2028 నాటికి భారత్ ప్రపంచపు మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అలాగే 2030 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ (అప్పర్ మిడిల్ ఇన్‌కం) దేశాల జాబితాలో చేరుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ తాజా నివేదికలో పేర్కొంది.

**నివేదిక ప్రకారం..** భారతదేశ ఆదాయ నిర్మాణం ఒక పెద్ద పరివర్తనకు గురైంది. భారతదేశం 2007లో తక్కువ ఆదాయం ఉన్న దేశం నుండి 'తక్కువ మధ్య ఆదాయ' దేశంగా మారింది. 2009లో తలసరి ఆదాయం సుమారు 1,000 డాలర్లకు చేరుకుంది. 2019లో 2,000 డాలర్ల చుట్టూ ఉంది. 2026 నాటికి తలసరి ఆదాయం 3,000 డాలర్లకి చేరుకుంటుందని, 2030 నాటికి దాదాపు 4,000 డాలర్లకి చేరుకుంటుందని SBI అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు ప్రస్తుత వర్గీకరణ వ్యవస్థ ప్రకారం.. ఈ స్థాయి భారతదేశాన్ని ఎగువ-మధ్య-ఆదాయ వర్గంలోకి మారుస్తుంది.

**అప్పర్ మిడిల్ ఇన్‌కమ్ కంట్రీ అంటే ఏమిటి?** ప్రపంచ బ్యాంకు దేశాలను వాటి తలసరి స్థూల జాతీయ ఆదాయం (GNI) ఆధారంగా వర్గీకరిస్తుంది. 2024 సంవత్సరానికి ప్రపంచ బ్యాంకు లక్ష్యం ప్రకారం.. **దిగువ మధ్యతరగతి ఆదాయం:** 1,136 డాలర్ల నుంచి 4,495 డాలర్లు **ఉన్నత మధ్యతరగతి ఆదాయం:** 4,496 డాలర్ల నుంచి 13,935 డాలర్లు **అధిక ఆదాయం:** 13,936 డాలర్ల కంటే ఎక్కువ SBI **ప్రకారం..** 2030 నాటికి భారతదేశం తలసరి GNI 4,000 నుంచి 4,500 డాలర్లకు చేరుకుంటుంది. ఈ స్థాయి భారతదేశాన్ని ఎగువ మధ్యతరగతి ఆదాయం విభాగంలోకి తీసుకువెళుతుంది. 1962: భారతదేశ తలసరి ఆదాయం దాదాపు 90 డాలర్లు 2007: 910 తలసరి ఆదాయంతో భారత్? తక్కువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారింది 2019: తలసరి ఆదాయం 2,000 డాలర్లు 2026 (అంచనా): 3,000 డాలర్లు 2030

..2వ పేజీలో

# మున్సిపోల్స్‌కు కౌంట్‌డౌన్..!!

**(మొదటిపేజి తరువాయి)** ఉత్తర్వులు జారీ చేసింది. పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులకు మాత్రమే మొబైల్ ఫోన్లు వాడేందుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లకు మొబైల్ అనుమతి లేదని..ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయ బద్ధంగా నిర్వహించేందుకే ఈ ఆదేశాలు జారీ చేసినట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. మరోవైపు మున్సిపల్ ఎన్నికలకు క్యాడర్‌ను సిద్ధం చేసే పనిలో పడ్డాయి ప్రధాన పార్టీలు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే జిల్లాల బాట మొదలుపెట్టగా మంత్రులు సైతం జిల్లాలను చుట్టేస్తున్నారు. లోక్‌సభ నియోజక వర్గాల వారీగా మంత్రులకు ఇప్పటికే సీఎం రేవంత్ బాధ్యతలు అప్పగించారు. ఒక్కో పార్లమెంట్ బాధ్యత ఒక్కో మంత్రికి అప్పగించారు. పార్లమెంట్ సెగ్మెంట్ లలో మున్సిపాలిటీల వారిగా ఎన్నికల సన్నాహక సమావేశాలు పెట్టాలని ఆదేశించారు. ఇక అభ్యర్థుల ఎంపికపై పీసీసీ స్క్రీనింగ్ కమిటీలు ఏర్పాటు చేసింది. టికెట్ల ఎంపికలో కమిటీలదే కీలక పాత్ర అని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఇప్పటికే తేల్చిచెప్పేశారు. అటు బీజేపీ కూడా మున్సిపల్ ఎన్నికలకు సై అంటోంది. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటామని..మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తా చాటుతామ కమలం నేతలు చెబుతున్నారు. ఇక పంచాయతీ ఎన్నికల్లో




సెకండ్ ప్లేస్‌లో నిలిచిన బీఆర్ఎస్.. పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జోరు చూపించాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఇవాళ పార్టీ ముఖ్యనేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. మొత్తానికి నోటిఫికేషన్ రాకముందే మున్సిపల్ ఎన్నికల వేడి రాజుకుంది.

## జర్మనీని దాటేసి.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా... భారత్..!!

**(మొదటిపేజి తరువాయి)** (అంచనా): 4,000 డాలర్లతో ఎగువ మధ్యతరగతి ఆదాయం SBI రీసెర్చ్ ప్రకారం గత దశాబ్దంలో భారతదేశం సగటు ఆర్థిక వృద్ధి రేటు ప్రపంచ వృద్ధి పంపిణీలో అగ్ర దేశాలలో ఒకటిగా నిలిచింది. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. గత 10 సంవత్సరాలలో భారతదేశం కంటే చాలా తక్కువ దేశాలు వేగంగా వృద్ధి చెందాయి.

## దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించింది

**(మొదటిపేజి తరువాయి)** ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

### మా పోర్టుల్లో హైడ్రోజన్ పైలట్ వాహనాలను తయారు చేయండి

ఎవల్యూషన్ సినర్జిటిక్ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి లోకేశ్? భేటీ

జోస్ మెల్లాడోతో భేటీ అయిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్? టెర్మినల్? ట్రాక్టర్స్? పైలట్? వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్? వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్? అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్? కోరారు. స్పెయిన్?కు చెందిన ఎవల్యూషన్? సినర్జిటిక్? ఆటోమోటివ్? ఎస్?ఎల్? సంస్థ ఎండీ జోస్? మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్? దావోస్?లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్? హైడ్రోజన్, జీరో-ఎమిషన్? వెహికల్స్? (జడ్?ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్? శాండ్? బాక్స్?లను అందిస్తూ ఏపీ గ్రీన్? ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్?/హైడ్రోజన్? ఆఫ్? రోడ్? వాహనాల కోసం కో-పైలట్?ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్?కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్? బెడ్?లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్? అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్? లేదా అడమిక్? క్యాంపస్?లో చిన్న ఇంజినీరింగ్? శాండ్? బాక్స్?లను అందిస్తుంది' అని తెలిపారు

## దావోస్‌లో ఏపీకి జాక్‌పాట్..

లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలు..

**ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్ (RMZ) సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు దావోస్ లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెందాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది.**

ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్ (RMZ) సంస్థ ముందుకు వచ్చింది. ఈ రోజు




దావోస్ లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెందాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో +జజ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి RMZ గ్రూప్ అంగీకరించింది.

**మంత్రి లోకేష్ సమక్షంలో...** దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మిక్స్ డ్ యూజ్, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది.

**రాయలసీమలోనూ..** రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూనే, విశాఖపట్నాన్ని నెక్స్ట్ జెన్ మిక్స్డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆర్ఎంజడ్ ఈ పెట్టుబడులు పెట్టనుంది. రాయలసీమలో టేకులోడు వద్ద RMZ గ్రూప్ సుమారు 1,000 ఎకరాలలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను అభివృద్ధి చేస్తుంది.

**విశాఖలో...** విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆర్ఎంజడ్ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీనికివిశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుండి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్ కు మద్దతు ఇస్తుంది. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత ఇస్తుంది.

**లక్ష కోట్ల పెట్టుబడులు.. లక్ష ఉద్యోగాలు...** ప్రాజెక్టులన్నింటిపై కలిపి రాబోయే ఐదేళ్లలో ఆర్ఎంజడ్ సంస్థ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనుంది. దీని ద్వారా ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాలలో సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. సింగిల్ విండో విధానం ద్వారా కాలపరిమితులతో కూడిన అనుమతులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ ప్రభుత్వం తమ కమిట్మెంట్ ను మరోసారి స్పష్టంచేసింది. ఏపీ ప్రభుత్వం అనుసరిసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు పెట్టుబడి దారుల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయనీ చంద్రబాబు సర్కార్ ప్రకటించింది.

# ఉల్లిపాయలు తింటే.. షుగర్ తగ్గుతుందా..!!


ఈ విషయం తెలిస్తే ఎగిరి గంతేస్తారు..

**ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని వేధిస్తున్న సమస్య దయాబెటిస్. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి మందులు, వ్యాయామంతో పాటు ఆహార నియమాలు పాటించడం చాలా ముఖ్యం. అయితే మన వంటగదిలో నిత్యం వాడే ఉల్లిపాయ దయాబెటిస్?ను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. దీన్ని ఈ స్టోరీలో తెలుసుకుందాం..**



మధుమేహం ఉన్నవారు ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం వల్ల నిరంతరం హై-షుగర్ లెవల్స్‌తో ఇబ్బంది పడుతుంటారు. అయితే ది ఎండోక్రైన్ సొసైటీ నిర్వహించిన 97వ వార్షిక సమావేశంలో సమర్పించిన ఒక అధ్యయనం ప్రకారం.. ఉల్లిపాయ సారం రక్తంలో చక్కెరను గణనీయంగా తగ్గిస్తుందని తేలింది.

**పరిశోధనలో ఏం తేలింది?:** ఎలుకలపై జరిపిన ఈ ప్రయోగంలో, డయాబెటిస్ మందు మెట్‌ఫార్మిన్‌తో పాటు ఉల్లిపాయ సారాన్ని కలిపి ఇచ్చినప్పుడు వాటి రక్తంలోని చక్కెర స్థాయిలు 50 శాతం వరకు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. కేవలం చక్కెర స్థాయిలే కాకుండా శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గించడంలో ఉల్లిపాయ కీలక పాత్ర పోషించిందని వారు తెలిపారు.



**ఉల్లిపాయ ప్రయోజనాలు:** రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను సహజంగా తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్?ను అదుపులో ఉంచి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది. తక్కువ కేలరీలు ఉండే ఉల్లిపాయలు మెటబాలిజం రేటును పెంచి ఆకలిని నియంత్రించడంలో తోడ్పడతాయి.

**ఎలా చేర్చుకోవాలి?:** సలాడ్లు, శాండ్‌విచ్‌లు లేదా పెరుగు చట్నీలో పచ్చి ఉల్లిపాయ ముక్కలను చేర్చుకోవడం వల్ల పూర్తి పోషకాలు అందుతాయి. సూప్‌లు, కూరలు లేదా ఫ్రైస్ రూపంలో ఉల్లిపాయను వాడుకోవచ్చు. సైడ్ డిష్‌గా కాల్చిన ఉల్లిపాయలను తీసుకోవడం రుచితో పాటు ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇంట్లో తయారుచేసే సాస్?లలో ఉల్లిపాయ పేస్ట్?ను కలిపి తీసుకోవచ్చు. ఉల్లిపాయ సారం మెట్ ఫార్మిన్ వంటి ఔషధాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది సరసమైనది, సులభంగా అందుబాటులో ఉండే ఆహార పదార్థం కాబట్టి దయాబెటిస్ మేనేజ్?మెంట్?లో దీనిని ఒక సహజ మిత్రుడుగా చెప్పొచ్చు. అయితే దీనిపై మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. ఏదైనా మార్పులు చేసే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## దావోస్ టూర్‌లో చంద్రబాబు, రేవంత్ సైలెంట్ వ్యూహం..

తెరవెనుక ఊహించని ప్లాన్..

ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) వార్షిక సమావేశాలు 2026 జనవరి 19 నుంచి 23 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమయ్యాయి . ఈ ఏడాది దావోస్ సదస్సు భారత్?కు ప్రత్యేకంగా మారింది.



10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్, 10 రాష్ట్రాల భాగస్వామ్యం, కేంద్ర మంత్రులు, 6 మంది ముఖ్యమంత్రులు, 100కుపైగా భారతీయ సీఈవోలు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈసారి దావోస్ వేదికపై భారత్ కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక భవిష్యత్?ను గ్లోబల్ లీడర్ల ముందు ప్రదర్శించడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దావోస్?లో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్ ఈసారి ఒక మినీ ఎకానమీలా మారింది. ఉదయం నుంచి రాత్రివరకు వరుసగా రాష్ట్రాల రౌండ్?టేబుల్ మీటింగ్?లు, సీఈవో ఇంటరాక్షన్?లు, ఇండస్ట్రీ సెషన్లు జరుగుతున్నాయి. గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు ఒకే రోజు మూడు నుంచి నాలుగు రాష్ట్రాలతో సమావేశాలు జరపడం ఈసారి కొత్త ట్రెండ్?గా మారింది. భారత్ ఈసారి 'వన్ నేషన్ -- మల్టిపుల్ డోర్స్' వ్యూహంతో ముందుకు వచ్చింది. అంటే ఒకే దేశం కానీ పెట్టుబడులకు ఎన్నో ప్రవేశ దారులు. ఇదే సందేశం గ్లోబల్ ఇన్వెస్టర్లకు బలంగా చేరాలా ప్లాన్ చేసింది భారత్ **10 రాష్ట్రాల హాజరు.. గ్లోబల్ ఫోకస్...** ఈ దావోస్ సమావేశాల్లో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ప్రతి రాష్ట్రం తమ బలాలు, పెట్టుబడి అవకాశాలను ప్రపంచ కంపెనీలకు వివరిస్తోంది. దీంతో రాష్ట్రాల మధ్య పోటీ స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి దావోస్?కు స్పష్టమైన విజన్?తో వచ్చారు. దావోస్ బయలుదేరే ముందు సమ్మక్క--సారలమ్మ జాతరలో ప్రార్థనలు చేయడం ద్వారా ఆయన రాజకీయంగానే కాదు, భావోద్వేగంగా కూడా ఒక బలమైన సంకేతాన్ని ఇచ్చారు. ఈ తెల్లవారు జామున జ్యూరిచ్ చేరుకున్న సిఎంకు ఘన స్వాగతం లభించింది. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్?తో 2047 నాటికి వి3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని గ్లోబల్ వేదికపై వివరించనున్నారు . దావోస్?లో తెలంగాణ పెవిలియన్?లో గూగుల్, సేల్స్?ఫోర్స్, యూనిలీవర్, హనీవెల్, లొరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపీ వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి టాప్ గ్లోబల్ కంపెనీల సీఈవోలతో ఎక్స్?క్లూసివ్ మీటింగ్?లు ఉండనున్నాయి . తెలంగాణ పెవిలియన్?లో ×, ా×, లైఫ్ సైన్సెస్, తయారీ విస్తరణ, ఇన్నోవేషన్ రంగాలపై చర్చలు సాగుతున్నాయి. గత ఏడాది దావోస్?లో వచ్చిన పెట్టుబడి హామీల అమలు ఈసారి ప్రధాన అజెండాగా మారింది. హైదరాబాద్?లో ఉన్న గ్లోబల్ కంపెనీలు తమ కార్యకలాపాలు విస్తరించడంపై చర్చలు జరుపుతున్నాయి. కొన్ని సంస్థలు హైదరాబాద్?ను తమ ఆసియా హెడ్?క్వార్టర్స్?గా మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ఆంధ్రప్రదేశ్ వ్యూహం..** ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ బృందం దావోస్?లో ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈసారి ఆంధ్రప్రదేశ్?కు ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేయడం ప్రధాన హైలైట్. బెల్వెడేర్, ప్రొమెనేడ్ 89లో ఏర్పాటు చేసిన ఈ పెవిలియన్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. చాలా రాష్ట్రాలు ఇండియా పెవిలియన్?ను పంచుకుంటుండగా.. ఆంధ్రప్రదేశ్?కు స్వంత పెవిలియన్ దక్కడం దావోస్ వేదికపై రాష్ట్ర స్థాయిని సూచిస్తోంది. మంత్రి నారా లోకేశ్, టీ.జీ. భరత్ సహా బలమైన బృందంతో చంద్రబాబు నాయుడు స్విస్ కంపెనీలతో ఫోకస్ మీటింగ్?లు నిర్వహిస్తున్నారు. ా× హబ్ అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగం, అగ్రి--ఫుడ్ హబ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్డ్ రీసెర్చ్ వంటి రంగాలపై ఆంధ్రప్రదేశ్ బలమైన పిచ్ ఇస్తోంది. ముఖ్యంగా బుహ్లర్ గ్రూప్?తో అగ్రి--ఫుడ్ రంగంలో భాగస్వామ్యంపై చర్చలు సాగుతున్నాయి ఉదయం వేళల్లో తయారీ రంగంపై మీటింగ్?లు, సాయంత్రం వేళల్లో టెక్, ఎనర్జీ రంగాలపై చర్చలు జరుగుతున్నాయి. కొన్ని యూరోపియన్ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

**తెలుగు రాష్ట్రాల సైలెంట్ రన్...** దావోస్ వేదికపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య సైలెంట్ పోటీ కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ తయారీ రంగంలో దూసుకెళ్తుంటే, తెలంగాణ టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ముందంజలో ఉంది. అయితే రెండు రాష్ట్రాల సందేశం మాత్రం ఒకటే -- భారత్?లో పెట్టుబడులకు తెలుగు రాష్ట్రాలు సురక్షిత, గమ్యస్థానాలుగా చాటి చెపుతున్నారు . ఈసారి దావోస్?లో కీలక చర్చలు లాబీలు, కాఫీ బ్రేక్?లలో, మంచుతో నిండిన నడక మార్గాల్లోనే నిజమైన డీల్స్?పై చర్చలు జరుగుతున్నాయి. ఒక చిన్న కాఫీ మీటింగ్ పెద్ద పెట్టుబడులకు దారి తీసే అవకాశం ఉందని భారత అధికారులు చెబుతున్నారు.

# సామాన్యులకు రిలీఫ్.. చౌవక ధరకే కూరగాయలు..

## పడిపోయిన టామాటా

**తెలగు రాష్ట్రాల్లో టమాటా ధర భారీగా పడిపోయింది. కేజీ టామాటా రూ.15 నుంచి రూ.20 మధ్య లభిస్తుంది. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, గుంటూరు లాంటి ప్రాంతాల్లో ఇవే ధరలు పలుకుతున్నాయి. మిగతా ధరలు కూడా తగ్గాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతాల వారీగా ధరలు ఇలా..**



సామాన్యులకు నిత్యావసర సరుకుల భారం తగ్గింది. కూరగాయల ధరలు కాస్త తగ్గుముఖం పడుతున్నాయి. ముఖంగా రోజూ కూరల్లోకి ఉపయోగించే టమాటా ధరలు భారీగా తగ్గాయి. వీటి ధరలు రోజురోజుకు పడిపోతున్నాయి. వంటల్లో తరచూ ఉపయోగించే టామాటా ధరలు కుల్పకూలడంతో సామాన్యులు ఊరట చెందుతున్నారు. కొద్దిరోజుల క్రితం టామాటా ధరలు కేజీ రూ.40 నుంచి రూ.50 వరకు పలకగా.. గత వారం రూ.25కి పడిపోయాయి. ఇప్పుడు రూ.10 తగ్గి రూ.15కే లభిస్తున్నాయి. ఇక కాకర ధరలు కాస్త పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో కూరాగాయల ధరలు వివిధ నగరాల్లో ఎలా ఉన్నాయో చూద్దాం.

**హైదరాబాద్‌లో ధరలు,..** మంగళవారం హైదరాబాద్?లోని కూకట్ పల్లి రైతు మార్కెట్?లో కేజీ టామాటా రూ.17గా ఉంది. దొండకాయ రూ.45, చిక్కుడుకాయ రూ.23, గోరుచిక్కుడు రూ.35గా ఉంది. ఇక బీట్ రూట్ కేజీ రూ.15, క్యాప్సికం రూ.43, బెండకాయ రూ.35, వంకాయ రూ.23, పచ్చిమిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.35, ఎండుమిర్చి రూ.220గా ఉంది. దోసకాయ కేజీ రూ.19, కీర దోస రూ.18, సొరకాయ రూ.20, ఆలుగడ్డ రూ.17, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.45, క్యారెట్ రూ. 25, బీన్స్ రూ.45గా ఉన్నాయి. ఉల్లిగడ్డ కేజీ రూ.20, చామగడ్డ రూ.28. కంద రూ.35, పొట్లకాయ రూ.18గా ఉంది.

**గుంటూరులో ఇలా..** ఇక గుంటూరులోని ఎన్టీఆర్ రైతు బజార్‌లో టామాట కేజీ రూ.22, బెండ రూ.20, వంగ రూ.25, పచ్చిమిర్చి రూ.37, కాకక రూ.30, క్యారెట్ రూ.32గా ఉంది. ఇక క్యాబేజ్ రూ.23, బీరకాయ రూ.38, దొండకాయ రూ.49, బంగాళదుంప రూ. 25, ఉల్లిపాయలు రూ.25, దోస రూ.40, పొట్లకాయ రూ.20, చామ రూ.23గా ఉంది. బీట్‌రూట్ రూ.25, కీర రూ.30, క్యాప్సికం రూ.55గా ఉంది. గోంగూర, తోటకూర, చుక్కకూర రూ.10గా ఉంది. మెంతికూర రూ.5, కొత్తిమీర రూ.20గా ఉంది.

**విజయవాడలో కూరగాయల ధరలు...** ఇక విజయవాడ రైతు మార్కెట్లో కేజీ టామాటా రూ.19, వంగ రూ.25, బెండ రూ.24, పచ్చిమిర్చి రూ.32, కాకర రూ.40, క్యాబేజీ రూ. 22, బంగాళదుంప రూ.23, ఉల్లిపాయలు రూ.24, గోరు చిక్కుడు రూ.32, దోస రూ.40, సొరకాయ రూ.10, బీరకాయ రూ.24, చామదుంప రూ.26, కీరదోస రూ.30గా ఉంది.

# నిషేధిత సంస్థ తబ్లీగి జమాతే ఇస్తేమా కి కూటమిప్రభుత్వం నిధులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం - శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు

**గుంటూరు జనవరి 21 గాయత్రి వార్తలు:**



శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదాధికారుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కడప జిల్లాలో పలు ఇస్లామిక్ దేశాల్లో నిషేధిత సంస్థ అయిన "తబ్లీగి జమాతే ఇస్తేమా" సంస్థ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం 1 కోటి 25 లక్ష రూపాయి విడుదల చేయడాన్ని శివసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పత్రిక విలేఖర్లముఖంగా తెలియజేశారు. ఇస్లామిక్ దేశాల్లో ఉగ్రవాద సంస్థలుగా గుర్తించబడి నిషేధించబడిన "తబ్లీగి జమాతే ఇస్తేమా" సంస్థకి ప్రజాధనంతో వారికీ ఎర్ర తివాచి పరచడమేంటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .మతపరమైన కార్యక్రమానికి నిధులు ఎ విదంగా కేటాయిస్తారశీటూ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు.రాష్ట్రంలో దళిత సోదరులకు పారిశ్రామిక రాయితీ నిధులు విడుదల కోసం ధర్నా చేస్తుంటే కనీసం టెంటు వేసుకోవడానికి కూడా అనుమతి లేదంటూ మరియు నిధులు లేవంటున్న కూటమిప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సమ్యలు, నిషేదిత ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థ కార్యక్రమానికి ఏర్పాట్లు కోసం ప్రభుత్వ నిధులు విడుదల చేసేటప్పుడు ఆర్థిక సమస్యలు లేవా అని ప్రభుత్వ పెద్దలను వినోదుల నరసింహ రావు ప్రశ్నించారు.

## పుట్టినరోజున ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమం

**తొట్టంబేడు, జనవరి 21, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్లిపూడి గ్రామానికి చెందిన తోట మునికృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తన కుమార్తె తోట యమున పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాత సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చికెన్ బిర్యానీ, స్వీట్, అరటి పండ్లు అందజేశారు. అంతకుముందు విద్యార్థుల సమక్షంలో పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారుల చదువుకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి తోట మునెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ఎం.వి. కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఈరోజు పెదకూరపాడు మండలం బలుసుపాడు మరియు 75 తాళ్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో రబి లో వేసిన పంటలను ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామ వ్యవసాయ సిబ్బంది పంట నమోదు కొరకు సర్వే నెంబరు ఎంపిక చేసుకొని న పిదప ఒక మెసేజ్ పంట నమోదు వెరిఫికేషన్ సమయంలో ఒక మెసేజ్ ఈకేవైసీ సందర్భంగా మరొక మెసేజ్ వచ్చే విధంగా పంట సాగు చేయు రైతుల కు సమాచారం పారదర్శకంగా ఉండేవిధంగా రబి ఈ పంట నమోదు లో మార్పులు చేయడం జరిగిందని తద్వారా పంట నమోదు లో పొరపాట్లు జరగకుండా సరిపోల్చుకోవడానికి అవకాశం ఉంటుందని తెలపడం అయినది. శనగ,మొక్కజొన్న పంటలను పరిశీలించి మొక్క జొన్న లో ముప్పపురుగు అక్కడక్కడ ఉన్నట్లుగా గమనించి నివారణకు గాను ఎకరాకు నాలుగు కేజీల వరకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు మొవ్వలో వేసుకోవాలని సూచించడం అయినది. ఖరీఫ్ ప్రత్తి తీసినటువంటి పొలాలలో నీటి వసతిని బట్టి ఆరుతడి పంటలైనటు మినుము, పెసర, నువ్వులు వంటి పంటలు వేసుకోవాలని సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య తో పాటు గ్రామ వ్యవసాయ సిబ్బంది ఫణిశ్రీ, పవన్ కళ్యాణ్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు

– వ్యవసాయ అధికారి పెదకూరపాడు (21/01/2026)

## పఠాన్ ఫరీద్ కుటుంబానికి మధుసూదన్ రెడ్డి సానుభూతి

**శ్రీకాళహస్తి, జనవరి 21, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్ తండ్రి పఠాన్ కాలేశా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. పఠాన్ కాలేశా మృతి చెందిన సమయంలో స్థానికంగా లేని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బుధవారం శ్రీకాళహస్తికి వచ్చిన వెంటనే ఈ విషయం తెలుసుకున్నారు.వెంటనే జయరాంరావు వీధిలోని పఠాన్ ఫరీద్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పఠాన్ కాలేశా మృతి శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పార్టీ కోసం ఆయన ఎంతో కష్టపడ్డారని గుర్తు చేస్తూ, పఠాన్ ఫరీద్ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## లడ్డు పోటును తనిఖీ చేసిన ఆలయ చైర్మన్

**శ్రీకాళహస్తి, జనవరి 21, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో లడ్డు తయారీ పోటును ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లడ్డు తయారీలో ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను ఆయన పరిశీలించారు.భక్తులకు అందించే ప్రసాదంలో ఎలాంటి లోపాలు లేకుండా అత్యుత్తమ నాణ్యతను పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. లడ్డు తయారీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, భక్తుల విశ్వాసానికి అనుగుణంగా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు నాగరాజు, దండి రాఘవయ్య, లక్ష్మీనారాయణ, కుసుమకుమారి, స్రవంతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం చర్చల్లో పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, జనవరి 21,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న కీలక చర్చల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రితో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు గొప్ప అనుభూతిని కలిగించిందని ఆయన తెలిపారు. దావోస్?లో 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అనే అంశంపై సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రేక్?ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగం అంతర్జాతీయ పెట్టుబడిదారులను విశేషంగా ఆకర్షించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే ముఖ్యమంత్రి నిబద్ధతను, నిరంతర తపనను ఈ పర్యటనలో తాను అత్యంత దగ్గరగా చూశానన్నారు.రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం విజనరీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ గ్లోబల్ ఇన్వెస్ట్?మెంట్ హబ్?గా అవతరించబోతోందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

## ఆదర్శ ఉద్యోగులకు నగదు బహుమతులు అందజేసిన డిపో మేనేజర్




**శ్రీకాళహస్తి, జనవరి 21, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

సిబ్బంది సమిష్టి కృషితోనే డిపో అభివృద్ధి సాధ్యమని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. రేవతి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, డిపో అభివృద్ధి చెందాలంటే అక్కడ పనిచేస్తున్న ప్రతి ఒక్కరి శ్రమ కీలకమని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లను గుర్తించి వారికి నగదు బహుమతులు అందజేశారు.నగదు బహుమతి పొందిన వారిలో డ్రైవర్లు ఎన్.ఎస్. రాములు, ఎన్. అంకులయ్య, పి. అమర్నాథ్ ఉండగా, కండక్టర్లుగా కె.వి.ఎస్. మన్యం, సి. సుమతి, జి. యుగంధర్ ఉన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ఎక్కువ ఆదాయాన్ని తీసుకువచ్చి డిపోకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డి. చిట్టెమ్మ, ఎం.ఎఫ్.ఏ. చక్రవర్తి, యూనియన్ నాయకులు మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిని అమలు చేయాలని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

**గాయత్రి వార్తలు:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎటువంటి మార్పులు లేకుండా యధాతథంగా కొనసాగించాలని, ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాలు 40 శాతం భరించాలని,ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా ప్రవేశపెట్టిన వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం ఉలవపాడు మండలం కరేడు రామకృష్ణాపురంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడి వల్ల పని గ్యారంటీ కలిగించే ఉపాధి హామీ పథకం వచ్చిందని తెలిపారు. దీనివలన గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు వేసవిలో పని దొరికిందని, వలసలు తగ్గాయని, కూలీలకు వేతనాలు పెరిగాయని, వ్యవసాయ కార్మికులకు బేరమాడే శక్తి వచ్చిందని పేర్కొన్నారు. ఈ పథకం వలన గ్రామీణ ప్రాంతంలోని కూలీలకు ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకానికి తూట్లు పొడుస్తూ, నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధికి బడ్జెట్ లో కేటాయింపులు తగ్గించారని, ఇప్పుడు నేరుగా పథకం పేరు మార్చి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉనికినే దెబ్బకొట్టే విధంగా దానిని మార్చి విబిజి రాంజీ పథకంగా మార్చారని అన్నారు. దీని వలన ఉపాధి కూలీలకు పని గ్యారంటీ పోతుందని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన స్కీం వలన అదనంగా పని దినాలు పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం కూలీల్లో అపోహ కల్పిస్తుందని విమర్శించారు. దీనిని ఎదుర్కోవాలని, పాత పథకాన్ని యథాతదంగా అమలు జరిపే విధంగా పోరాడాలని తెలిపారు. రామకృష్ణాపురంలో ఇంటింటికి కరపత్రాలను పంచిన వారిలో సిపిఎం సీనియర్ నాయకురాలు పొన్నం.రామలక్ష్మమ్మ,కత్తి.భారతి,వీసం సురేంద్ర, సిహెచ్ అక్కమ్మ,ఆర్ చెంచమ్మ, భవ్య,రోజా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి

**గాయత్రి వార్తలు:**



పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో, జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు, యువకులు ఓటు ప్రాధాన్యతను లోతుగా అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటుకు విలువ ఉందని, ఒక్క ఓటు కూడా ప్రజాస్వామ్య భవిష్యత్తును మార్చగల శక్తి కలిగి ఉందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిజాయితీగా జరిగితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పాల్గొని, ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా దేశ పాలనలో భాగస్వాములవుతారని వివరించారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అనేక పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యాస రచన పోటీలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన టి. వెంకట హరికిరణ్ ప్రథమ బహుమతి సాధించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురానికి చెందిన పి. శ్రుతి ద్వితీయ బహుమతి పొందారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొట్లగట్టుకు చెందిన కె. మంజు తృతీయ బహుమతికి ఎంపికయ్యారు.వక్తృత్వ పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు పొదిలికి చెందిన సీ. హెచ్. షరోన్ రాణి ప్రథమ బహుమతి సాధించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ద్వితీయ బహుమతి అందుకున్నారు. మూడో బహుమతిని మరో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి పొందారు.పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం ద్వారా యువతలో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

## విద్యార్థులకు సీజనల్ వ్యాధులు పట్ల, పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

**– వైద్య అధికారి డా.ఏ.అనిల్ కుమార్**

**గాయత్రి వార్తలు:**



మండలం లోని కరేడులోని కేజీబీవీ మరియు ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాయ్స్ హాస్టల్ మరియు గర్ల్స్ హాస్టల్లో బుధవారం కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ సందర్శించడం జరిగినది అక్కడ ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి చిన్న వ్యాధులకు చికిత్స చేయడం జరిగినది అలాగే వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం జరిగింది సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగింది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ లక్ష్మీనారాయణ హెచ్ ఎస్ శ్రీనివాసరావు ఎం ఎల్ హెచ్ పి జరీనా ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రైల్వే స్టేషన్ సమస్యలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన బిజెపి కృష్ణారావు.

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను పరిశీలించుటకు విచ్చేసిన, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీవాత్సవను, మార్కాపురం నియోజకవర్గ బిజెపి నాయకుడు పివి కృష్ణారావు కలిసి,పలు కీలక సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైల్వే వ్యవస్థకు సంబంధించిన సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కృష్ణారావు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ప్రయాణికులకు అనుకూలంగా రైళ్లకు స్టాప్ లు కల్పించాలని కోరారు. ప్రతి రైలులో జనరల్ బోగీల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. నడికుడి మీదుగా హైదరాబాద్ కు మార్కాపురం నుంచి నూతన రైలు మార్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి నుంచి నంద్యాల వరకు వస్తున్న రైళ్లను మార్కాపురం వరకు పొడిగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే శ్రీశైలం భక్తుల కోసం పెద్ద స్థాయిలో డార్మెటరీ నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. పగటిపూట విజయవాడకు వెళ్లేందుకు ప్రత్యేకంగా నూతన రైలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విజయవాడ నుంచి మార్కాపురం మీదుగా బెంగళూరు వరకు వందే భారత్ రైలు నడపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు కృష్ణారావు తెలిపారు. మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం రామయ్య, లక్ష్మీదేవి, ప్రవీణ్ కుమార్, సుబ్బారావు, రామకృష్ణ, గోళ్ళ సతీష్, శేషిరెడ్డి, రాఘవేంద్ర, నాగరాజు, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరినవారు ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే జారే

గాయత్రి వార్తలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం టౌన్ అధ్యక్షులు చిన్నంశెట్టి పవన్, చిన్నంశెట్టి శ్రీను, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి మూడు రంగుల కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరటం శుభ పరిణామం అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పార్టీలో చేరిన నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు అవగాహన

గాయత్రి వార్తలు





కందుకూరు లోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఆటో డ్రైవర్లు మరియు మోటార్ సైకిల్ వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన కలిగి ఉండి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలియజేస్తూ అదేవిధంగా తల్లిదండ్రులకు మారవాణా శాఖ తరపున ముఖ్య విజ్ఞప్తి ఏమనగా మైనర్ బాలికలకు వాహనం ఇవ్వకుండా ఉండాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనం ఇవ్వాలని కోరుచున్నామని, మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును పొందిన తరువాతనే వాహనం నడుపవలెనని తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన ఒక దురదృష్ట కారణమైన సంఘటన కందుకూరు టౌన్ కానిస్టేబుల్ డ్యూటీ లో ఉంది వాహనము మీద పోవుచుండగా మితిమీరిన వేగంతో ఇంకో వాహనం ఢీకొనడం వలన తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించడం జరిగినది. ఇది చాలా బాధాకరమైన సంఘటనని ఇకపై ప్రతి ఒక్కరు కూడా దయచేసి మితిమీరిన వేగంతో వాహనం నడుపు రాదని, హెల్మెట్ ధరించి వాహనం నడుపవలెనని తెలియచేశారు.

# జవహర్ నగర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ పై క్యాంపెయిన్

**- డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రయాణాలతో జీవితాలకు శాపం..**

**- జవహర్ నగర్ సిఐ ఎస్. సదయ్య**

గాయత్రి వార్తలు







జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ నగర్?లో రోడ్డు భద్రతపై మీడియా ఔట్రీచ్ దినోత్సవంలో భాగంగా అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ - 2026ను ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలసి సమన్వయంతో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక వాహనదారులకు సూచనలు సలహాలు వాటి నియమాలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, రోడ్డు ప్రమాదాలను ఎలా తగ్గించడం, వాటి గురించి జవహర్ నగర్ వాహన ప్రయాణికులకు సురక్షితమైన రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలను నివారించడంలో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్. సదయ్య, ఎసచవతీతీచపి రాము, ఎసచవతీతీచపి లక్ష్మయ్య, ఎసచవతీతీచబి బి. వేణు మాధవ్, ఎసచవతీతీచపి మౌనిక, పాత్రో మొబైల్--×× సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి పిసి లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతోపాటు నాలుగు చక్రాల వాహనాల డ్రైవర్లు చురుకుగా పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలి - సబ్ కలెక్టర్ హిమ వంశీ

గాయత్రి వార్తలు



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం వల్ల నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లు అవుతుందని తెలిపారు. అర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవడమే గాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోనేలా విద్యార్థులు ఇరుగు పొరుగు వారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచచవతీతీచం ఎం. నరసింహమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు ఎం.ఎన్ కే శర్మ, కె. సుబ్బారెడ్డి, ఇతర రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మధ్యాహ్న భోజనం తనిఖీ...**

స్థానిక బాలుర హైస్కూల్?లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సబ్ కలెక్టర్ హిమవంశీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వడ్డించే మధ్యాహ్నం భోజనాన్ని సబ్ కలెక్టర్ స్వయంగా రుచి చూసి, కుకింగ్ నిర్వాహకులను అభినందించారు. తొలుత మధ్యాహ్న భోజనం స్టాక్ గదిని పరిశీలించి బియ్యం నిల్వలు, కోడిగుడ్లు, చిక్కీలు పరిశీలించారు. గుడ్లను తూకం చూశారు. వంటగదిని పరిశీలించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ఎంఈవోలు ఎం ఎం ఎన్ కె శర్మ, కె. సుబ్బారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# బకాయి జీతాలు ఇవ్వాలని విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

**- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య**

గాయత్రి వార్తలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన జీతాలు ఇవ్వాలని విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన జరిగింది. సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ వేతనాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఇన్చార్జి ఎసచవతీతీచ రమేష్ చర్చలు జరపడం జరిగింది. రెండు రోజుల్లో జీతాల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కనకయ్య సురేందర్ యాదగిరి లక్ష్మణ్ హరి తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు : ఎస్సై

గాయత్రి వార్తలు



మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ప్రదేశాల్లో ఎస్సై తన సిబ్బందితో ఆ ప్రదేశానికి వెళ్లి చే మద్యం సేవిస్తున్న పలువురు గుర్తించి వారి చేత ఆ ప్రదేశంలో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సచివాలయంలో తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి డాక్టర్ సుజాత



గాయత్రి వార్తలు

మండలంలోని మాలపాడు గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి సచివాలయంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయం సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో రిజిస్టర్ ను చెక్ చేయడం జరిగింది. అనంతరం పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం పంచాయతీలో ఉండేటువంటి చెత్త నుండి సంపద కేంద్రాలను ఆమె పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నారాయణ పంచాయతీ కార్యదర్శి రవి సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రామయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

గాయత్రి వార్తలు



ధర్మారావుపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ నీటి సంఘం చైర్మన్ ఎర్రబెల్లి రామయ్య( రామారావు) పరమాపదించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల వివిధ అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.